మహా సిటీ

The Global Digital Telugu News Paper for NRI's

# నమస్తే NRI .నెట్

మార్చి, 2026 సంపుటి 15 , సంచిక 10

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

TRIDASA Rise Where life shines

TRIDASA Brightening lives

www.tridasa.in

TRIDASA Brightening lives

*When mind and heart*




**4 BHK starting from just ₹2.26 Cr.***

TRIDASA Rise Where life shines NALLAGANDLA

The heart asks for more space.The mind asks if it makes sense. At Tridasa Rise, our right-sized 4 BHK homes balance both-expansive where it matters, sensible where it counts.

An upgrade that feels certain. *Turn the page to see why.*

TG RERA No: P02400009596 | GHMC No: 5170/GHMC/SLP/2025-BP

www.tridasa.in

TRIDASA
Rise
Where life shines
NALLAGANDLA

*Presenting a well-planned,*




**3 BHK also available starting from just ₹1.42 Cr.***

*T&C Apply

TG RERA No: P02400009596 | GHMC No: 5170/GHMC/SLP/2025-BP

Experience Centre: Plot No. 683/A, Near State Bank of India, Nallagandla-Tellapur Road, Hyderabad, Telangana-500133.

958 1612 333
sales@tridasa.in

Disclaimer: All images used are for illustrative purposes only and do not represent the actual size, features, specifications, fittings, and furnishings. The developer reserves the right to make revisions/alterations, at it's absolute discretion, without any liability whatsoever.




మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

మార్చి, 2026 సంపుటి 15 , సంచిక 10

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc






ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన విజయవంతం 4వ పేజీలో...



T20 ప్రపంచ కప్ 2026 చాంపియన్ టీం ఇండియా, ముచ్చటగా మూడోసారి విజేత 6వ పేజీలో...




సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహం.. హాజరైన లోకేష్, బ్రాహ్మణి దంపతులు 10 వ పేజీలో...




మహిళా దినోత్సవం సందర్భంగా 'స్వయం ఏపీ' ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10వ పేజీలో...



తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో శివాలయాల సందర్శన యాత్ర 16 వ పేజీలో...



ఘనంగా భట్టి విక్రమార్క కుమారుడి వివాహం 7వ పేజీలో...




షార్లెట్‌లో నాట్స్ మహిళా దినోత్సవ వేడుకలు 11 వ పేజీలో...



ఘనంగా అల్లు శిరీష్, నయనిక రెడ్డి వివాహం 17వ పేజీలో...

# ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన విజయవంతం



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన విజయవంతమైంది. ఇజ్రాయెల్‌లో ప్రధాని మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఆ దేశ పార్లమెంటు మోదీకి ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా నెతన్యాహుతో కలిసి ప్రధాని మోదీకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మోదీ ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో మోదీ మాట్లాడుతూ "ఇజ్రాయెల్ భారత్‌కు నిజమైన స్నేహితుడు, కష్టకాలంలో భారత్‌కు అండగా నిలిచారు. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్ మాకు భాగస్వామి. ఇక్కడ పర్యటించడం సంతోషంగా ఉంది. ఇజ్రాయెల్–భారత్ ప్రాచీన నాగరికత ఉన్న దేశాలు. రెండు దేశాలు తీవ్రవాదం కారణంగా కష్టాలు పడుతున్నాయి. ఇక్కడి పార్లమెంటులో ప్రసంగించడం గౌరవంగా భావిస్తున్నా", అని అన్నారు.





భారతకు నమ్మకమైన మిత్రుల్లో ఒకరు ఇజ్రాయెల్. తన పదవీ కాలంలో రెండోసారి ఇజ్రాయెల్ కు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. టెల్ అవీవ్ కు 20 కి.మీ. దూరంలో ఉండే బెన్ గురియన్ ఎయిర్ పోర్టులో దిగిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు.. ఆయన సతీమణి సారా నెతన్యాహు రెడ్ కార్పెట్ స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా మోదీని ఇజ్రాయెల్ ప్రధాని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని పలుకరించారు. ఈ సందర్భంగా వారి మధ్య చోటు చేసుకున్న సంభాషణ ఆసక్తికరంగా మారింది. అంతర్జాతీయ ప్రముఖులు భారత్ కు వచ్చినా.. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు వెళ్లిన సందర్భంలోనూ ఆయన వస్త్రధారణపై తరచూ ఆసక్తికర చర్చ జరుగుతూ ఉంటుంది. తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు సైతం ఇదే అంశాన్ని ప్రస్తావించటం చూస్తే.. మోదీ డ్రెస్సింగ్‌ను అంతర్జాతీయ నేతలు కూడా ప్రత్యేకంగా చూస్తారా? అన్న సందేహం కలుగకమానదు. ఇజ్రాయెల్ లో ల్యాండ్ అయిన ప్రధాని మోదీకి స్వాగతం పలికే వేళలో..





నెతన్యాహు సతీమణి సారా.. ధరించిన డ్రెస్ కలర్ లోనే.. మోదీ కోటు జేబులో ఉన్న రుమాలు రంగు ఒకటే కావటాన్ని నెతన్యాహు ప్రస్తావించారు. సారా డ్రెస్ కలర్.. మోదీ రుమాలు కలర్ ఒకేలా ఉండటంపై ఇజ్రాయెల్ ప్రధాని నవ్వుతూ ప్రస్తావించిన అంశానికి స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ.. అది కాషాయ రంగు అంటూ నవ్వుతూ చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు ఇజ్రాయెల్ మీడియా అమితమైన ప్రాధాన్యతను ఇవ్వటం గమనార్హం. జెరూసలేం పోస్ట్ పత్రిక సంచిక మొదటి పేజీలో మోదీ అభివాదం చేస్తున్న ఫోటోను ప్రచురించి.. వెల్ కమ్ మోదీ అని హెడ్డింగ్ పెట్టటమే కాదు.. హిందీలో నమస్తే అన్న క్యాప్షన్ ఇవ్వటం గమనార్హం. షాలోమ్ అని హిబ్రూ భాషలో ప్రధాన శీర్షిక పెట్టి వార్త రాసింది. ఇజ్రాయెల్ అధికారిక భాష హిబ్రూ. ఆ భాషలో షాలోమ్ అంటే శాంతి అని అర్థం. అలాగే ఎవరినైనా పలకరించడానికి కూడా ఆ పదాన్నే వాడతారు. ఆ పేపర్ ఎడిటర్ ఇన్ చీఫ్ జ్వికా క్లీన్.. బుధవారం ఎడిషన్ ఫ్రంట్ పేజ్‌ను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మోదీ అభివాదం చేస్తోన్న ఫోటోను ఆ కథనంలో వాడారు. అలాగే భారత్–ఇజ్రాయెల్ సంబంధాలకు సంబంధించిన వార్తలను షేర్ చేశారు. తొలిసారి మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంట్ లోకి ప్రవేశిస్తున్న వేళ.. ఎంపీలు గౌరవంగా లేచి నిలబడి చప్పట్లతో స్వాగతం పలకటం ఒక ఎత్తు అయితే.. మోదీ మోదీ అంటూ నినాదాలు వినిపించటం విశేషంగా చెప్పాలి. ఉగ్రభూతంపై ప్రపంచ దేశాలు ఉమ్మడిగా పోరాడాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోదీ మరోసారి నొక్కిచెప్పారు. ఉగ్రవాదం ఎక్కడున్నా.. అది ప్రతిచోటా శాంతికి ముప్పుగా పరిణమిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు భారత్ తరఫున ఆయన విస్పష్ట మద్దతు ప్రకటించారు. పశ్చిమాసియాలో దీర్ఘకాలం శాంతి నెలకొనేందుకు అది దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఇజ్రాయెల్ పార్లమెంటు (కనెసెట్)లో మోదీ ఈ మేరకు చరిత్రాత్మక ప్రసంగం చేశారు. తమ అత్యున్నత పురస్కారమైన స్పీకర్ ఆఫ్ ది కనెసెట్ మెడల్‌తో ఆయన్ను కనెసెట్ గౌరవించింది. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించే గౌరవం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగాన్ని ఆరంభించిన ఆయన.. 'స్నేహం, గౌరవం, భాగస్వామ్యం' అనే సందేశాన్ని తాను మోసుకొచ్చానన్నారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య 2 వేల ఏళ్లకుపైగా కాలం నుంచి సంబంధాలు ఉన్నాయని మోదీ అన్నారు. "భారత్–ఇజ్రాయెల్ మధ్య బలమైన భాగస్వామ్యం.. ఇరుదేశాల ప్రయోజనాలకే కాకుండా, అంతర్జాతీయ స్థిరత్వానికీ కీలకం. ఇజ్రాయెల్ ప్రదర్శిస్తున్న తెగువ, సాధిస్తున్న విజయాలను భారత్‌లో అనేకమంది కొనియాడుతున్నారు. ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యానికి చాలా ప్రాధాన్యత ఉంది. ఇటీవలి ఏళ్లలో ద్వైపాక్షిక సరకు వాణిజ్యం చాలారెట్లు పెరిగింది. ఇప్పటికీ మరింత పెరుగుదలకు ఆస్కారం ఉంది. అందుకే ఇరుదేశాలు ప్రస్తుతం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం చర్చలు జరుపుతున్నాయి" అని పేర్కొన్నారు. భారత ఆర్థికవృద్ధిని, ఇజ్రాయెల్ సాంకేతిక సామర్థ్యాలను మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరిస్తుంది. అదే సమయంలో.. నవకల్పనలు, సాంకేతిక నాయకత్వానికి ఇజ్రాయెల్ పవర్‌హౌస్‌గా నిలుస్తోంది. కాబట్టి రెండు దేశాలూ కలిసికట్టుగా ముందుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు.











CRESCENT
Building Permission No: 1/C20/00309/2022
TG RERA Registration No: P02500004515 rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
A Landmark Ready to Welcome You
Smart Investment
Grand Returns
PAY 50% NOW 50% ON POSSESSION
LIMITED OFFER
AVAILABLE ON SELECT UNITS ONLY.
T&C Apply*
Price Revision Soon
HANDOVER STARTED
CLUB CRESCENT
1824 - 2656 SQ. FT.
3 BHK LUXURY HOMES
62,000 SQ. FT. CLUBHOUSE
1.85 CR* ONWARDS
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Barbecue Zone
• Aerobic & Dance Room
• Indoor Swimming Pool
+91 70260 17211
Serilingampally, near Gachibowli, Hyderabad.
Scan for Website

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 March : 2026 Issue:9



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# T20 ప్రపంచ కప్ 2026 చాంపియన్ టీం ఇండియా, ముచ్చటగా మూడోసారి విజేత

అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీం ఇండియా అద్భుతమైన విజయాన్ని అందుకుని చాంపియయన్స్ నిలిచారు. సొంత గడ్డ పై సగర్వంగా

ప్రపంచ కప్పును ముద్దాడింది.ఏక పక్షంగా సాగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ను భారత్ చిత్తుగా ఓడించింది.మంచి బ్యాటింగ్ ఫామ్ లో ఉన్న సంజూ శ్యాంసన్ ఈ సారి కూడా అద్భుతంగా ఆడి న్యూజిలాండ్ ను చిత్తు చేశాడు, శివం థూబే మంచి స్కోర్ చేశాడు, బుమ్రా, అక్షర్ పటేల్ ప్రత్యర్థి బ్యాటింగ్ కు చెక్ పెట్టారు.

ఫైనల్‌లో న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో 96 పరుగులు తేడాతో విజయం సాధించింది. దీంతో టీం ఇండియా మూడు సార్లు ట్రోఫీని దక్కించుకుని చరిత్ర సృష్టించింది. మహేంద్ర సింగ్ ధోనీ, రోహిత్ శర్మ తర్వాత సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్ గా విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 255 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ముందు వుంచగా ఇంకా విజయానికి 96 పరుగులు వుండగానే 157 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది, బుమ్రా అద్భుతమైన బౌలింగ్ తో 4 వికెట్ తీశాడు, అక్షర్ పటేల్ 3 వికెట్స్ తీశారు. అద్భుతమైన బ్యాటింగ్ తో శ్యాంసన్ 89 పరుగులు చేశాడు.












REACH NRI TELUGUS COMMUNITY THROUGH



నమస్తే NRI

THE GLOBAL DIGITAL NEWS PAPER FOR NRIs.

AMERICA - SINGAPORE - DUBAI - MALAYSIA - UK- AUSTRALIA - GULF

Advertise with us to Reach NRIs , Ph.9059894912, 9440566702





# అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో 'STAND WITH HER' లో.. పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయి. ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలని తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నాం. రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

మహిళా శక్తిపై రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దాలని STAND WITH HER కార్యక్రమం తీసుకున్నాం అని చెప్పారు.



# ఘనంగా భట్టి విక్రమార్క కుమారుడి వివాహం

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య–సాక్షిల వివాహం శంషాబాద్ జీఎంఆర్ ఏరీనాలో ఘనంగా జరిగింది, వధూవరులను ఆశీర్వదించడానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, సినీ తారలు వచ్చారు. వారందరినీ డిప్యూటీ సీఎం ఆప్యాయంగా పలకరించారు. వివాహ వేడుకకు హాజరైనవారిలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోశ్‌కుమార్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సినీ ప్రముఖుల్లో చిరంజీవి, నాగార్జున, శ్రీకాంత్, తనికెళ్ల భరణి, పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ సీనియర్ అధికారులు ఉన్నారు. తన కుమారుడి వివాహ వేడుకను కేవలం ప్రముఖుల కలయికగా మార్చకుండా, కష్టకాలంలో తనకు తోడుగా నిలిచిన సామాన్యులను ఆహ్వానించి గౌరవించడం ద్వారా ఆయన తన సంస్కారాన్ని చాటుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆయనకు అండగా నిలిచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం బూసిమెట్టకు చెందిన వాళే లక్ష్మీబాయి, డాకూరే రుక్మబాయి.. అలాగే ఉట్నూరు మండలం దేవగూడకు చెందిన మరప గంగుబాయి, సిడం లక్ష్మీబాయి, నాగజ్యోతి ఈ మహిళలు శంషాబాద్ లోని





జీఎంఆర్ ఎరీనాలో జరిగిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య, సాక్షి ల వివాహానికి హాజరై సందడి చేశారు. కొడుకు, కోడలికి 'కన్నతల్లి' పరిచయం పాదయాత్ర సమయంలో ఎండనక, వాననక అడుగులు వేస్తున్నప్పుడు తనను కన్నబిడ్డలా ఆదరించి, ఆకలి తీర్చిన తీరును భట్టి విక్రమార్క స్వయంగా తన కుమారుడు, కోడలికి వివరించారు. వీరే నన్ను ఆనాడు కంటికి రెప్పలా చూసుకున్న నా ఆత్మీయులు అని ఆయన పరిచయం చేస్తుంటే అక్కడ ఒక భావోద్వేగ వాతావరణం నెలకొంది.




The Height of Luxury
Crosses the Atlantic
The USA Premiere April & May
THE TRILIGHT
BEYOND EXPERIENCE
KOKAPET, GOLDEN MILE
2888-5777 SQFT
Starting From ₹3.43 CR
WE HAVE CHANGED
THE GAME
RERA NO. - P02400005390
www.thetrilight.com
9998996997


WE HAVE CHANGED
THE GAME
THE TRILIGHT
Rise With 9
@NEOPOLIS
The Height of Luxury
Crosses
the Atlantic
The USA Premiere April & May
RERA NO. - P02400009942
3303-5777 SQFT
Starting From ₹3.92 CR
www.risewith9.com
9998996997




# మహిళా దినోత్సవం సందర్భంగా 'స్వయం ఏపీ' ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 10,100 కోట్ల మెగా చెక్కును స్వయం సహాయక సంఘాలకు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'స్వయం ఏపీ' ప్రారంభం అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను,స్టాల్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు





# సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహం.. హాజరైన లోకేష్, బ్రాహ్మణి దంపతులు

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు హాజరయ్యారు. ముంబయిలోని సెయింట్ రెజిస్ హోటల్ లో జరిగిన సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ మహోత్సవానికి లోకేష్ దంపతులు హాజరయ్యారు. సచిన్ టెండూల్కర్ కుటుంబం లోకేష్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తరలివచ్చారు. వివాహ వేడుకలకు ముఖేష్ అంబానీ దంపతులు, ×జజ చైర్మన్ జై షా దంపతులు, ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు హాజరయ్యారు. అర్జున్ టెండూల్కర్ సానియా చందోక్ నూతన దంపతులకు పలువురు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.











# షార్లెట్‌లో నాట్స్ మహిళా దినోత్సవ వేడుకలు




అమెరికాలో తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా షార్లెట్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించింది. 'ఉమెన్స్ నైట్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా తెలుగు మహిళలు పాల్గొని సందడి చేశారు. మహిళా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ వేడుకలో బ్రెస్ట్ క్యాన్సర్ హబ్ ప్రతినిధి లోపా ముద్ర, శక్తి ఫౌండేషన్ ప్రతినిధి నిదియా గాస్పర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మహిళా సాధికారత గురించి ప్రసంగించారు.

ఈ వేడుకలో మిస్ తెలుగు యూఎస్ఏ ఆర్గనైజేషన్ విజేతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు ఈ వేడుకలో భాగంగా నిర్వహించిన బ్యూటీ పీజెంట్ మరియు బెస్ట్ డ్రెస్డ్ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ప్రముఖ గాయని స్వాతి వారణాసి తన మధుర గాత్రంతో ఆలపించిన పాటలు సభికులను ఎంతగానో అలరించాయి. విభిన్న రకాల ఆటపాటలు, సంగీత విభావరితో వేడుక ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. అతిథుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మాక్‌టైల్స్, రుచికరమైన విందు భోజనం వేడుకకు మరింత వన్నె తెచ్చాయి. మహిళలందరూ ఒకచోట చేరి ఉత్సాహంగా జరుపుకున్న ఈ వేడుకలు నాట్స్ షార్లెట్ విభాగం యొక్క సేవా స్ఫూర్తిని, సంఘీభావాన్ని చాటిచెప్పాయి.. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని నాట్స్ నాయకులు తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన షార్లెట్ నాట్స్ నాయకులు నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అభినందించారు.

# తెలుగు లేడీస్ యుకే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




లండన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. "సహకారం, స్నేహం, సిస్టర్‌హుడ్-మహిళల విజయానికి మూడు బలమైన స్థంభాలు." అనే భావంతో యూకేలో నివసిస్తున్న తెలుగు మహిళలు "తెలుగు లేడీస్ యుకే" ఫేస్‌బుక్ గ్రూప్ ద్వారా కలుసుకుని ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా సాధికారత, పరస్పర సహకారం, సోదరీమణుల ఐక్యతకు ప్రతీకగా ఈ వేడుక నిలిచింది. సాయం కోరే వారికి, సహాయం అందించే వారికి వారధిగా నిలిచిన తెలుగు లేడీస్ ఇన్ యుకే గ్రూపున శ్రీదేవి మీనావల్లి 15 ఏళ్ల క్రితం స్థాపించారు. ప్రస్తుతం ఈ గ్రూపులో యూకేలో నివసిస్తున్న ఐదు వేలకుపైగా తెలుగు మహిళలు సభ్యులుగా ఉన్నారు. యూకేకు కొత్తగా వచ్చిన తెలుగు ఆడపడుచులకు ఆదరణగా నిలిచి, వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ విద్య, వైద్యం, ఉద్యోగ రంగాలలో సహాయం చేయడం ఈ గ్రూప్ ప్రధాన ఆశయమని శ్రీదేవి తెలిపారు. ఈ సంవత్సరం యూకేలోని పలు ప్రాంతాల నుండి 300కు పైగా తెలుగు మహిళలు పాల్గొని ఆటపాటలతో, ఫ్యాషన్ షో తో సందడి చేశారు.

కార్యక్రమంలో నిర్వహించిన ఇన్‌స్పైరింగ్ స్టోరీస్ సెగ్మెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, మహిళలు తమ జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, విజయ కథలను పంచుకుని అందరికీ స్ఫూర్తినిచ్చారు. అలాగే ప్రముఖ బ్రాండ్స్‌తో జరిగిన ఫ్యాషన్ షో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమ ప్రాంగణంలో షాపింగ్ స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

# న్యూయార్క్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



అమెరికా ప్రధాన నగరం న్యూయార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. శివరాత్రితో పాటు మహిళా దినోత్సవం రెండు వేడుకలను కలిపి నైటా సంబరాలను అద్వితీయంగా జరిపారు. న్యూయర్క్, న్యూజెర్సీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న తెలుగువారందరూ పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మ్యూజికల్ కన్సర్ట్ అందరినీ అలరించింది. భక్త కన్నప్ప స్కిట్, టీడీటీ సిస్టర్స్ నృత్య ప్రదర్శన, ఘర్షణ బ్యాండ్, అంజనా సౌమ్య, సృష్టి చిల్లాల ఫెర్మార్మెన్స్‌లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన కళారూపాలు, వివిధ స్కిట్‌లు ఆహా అనిపించాయి. నైటా ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల సమాహారంతో రూపొందించిన ప్రత్యేక నైటా సంబరాల సావనీర్-2026ను ప్రముఖ ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త, వితరణశీలి డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంస్కృతీ సంప్రదాయాల కలబోతగా న్యూయార్క్ వేదికగా నైటా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, న్యూయార్క్ కాన్సులేట్ జనరల్ ప్రత్యేక సందేశాలు పంపారు.

అమెరికాలో స్థిరపడినా పుట్టినప్రాంత పండగలు, సంప్రదాయాలను గౌరవిస్తూ కొనసాగిస్తున్నామని, వేడుకల విజయాన్ని ఆకాంక్షిస్తూ సహకరించిన అందరికీ నైటా అధ్యక్షుడు రవీందర్ కోడెల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నైటా వైస్ ప్రెసిడెంట్ హరిచరణ బొబ్బిలి, సెక్రటరీ మహేష్ బాబు, ట్రెజరర్ డాక్టర్ సౌమ్య శ్రీ, ఇతర కార్యకవర్గ సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, అడ్వయిజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హోరెత్తిన టెన్నెస్సీ తెలుగు సమితి, నాష్విల్లే (Tennessee Telugu Samithi) మహిళా దినోత్సవ వేడుకలు





టెన్నెస్సీ తెలుగు సమితి, నాష్విల్లే (Tennessee Telugu Samithi) అసోసియేషన్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఆట పాటలతో సందడిగా కలిసి జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు మరియు ప్రతిభ కనపరచిన మహిళలకు జ్ఞాపికలతో సత్కరించారు. ఇది కేవలం ఒక వేడుక మాత్రమే కాదని మహిళా శక్తికి నిదర్శనమని, సాంస్కృతిక వేడుక అని ఈ ఉమెన్స్ డె అందరికీ మధురమైన జ్ఞాపకమనీ నిర్వాహకులు తెలిపారు. పాటలు, ఫ్యాషన్, మ్యూజిక్, డాన్స్ టీంలు తమ పెర్ఫార్మెన్స్ వేడుకలను హోరెత్తించారు. మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, మరియు సహకరించిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



# ఆటా మహాసభలు...కమిటీల బాధ్యతలపై సమీక్ష

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో జరిగే 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ మహాసభలు జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్నాయి. ఈ సభల ప్రణాళిక, ఏర్పాట్ల సమీక్షపై ఎలికాట్ సిటీలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమిటీల ఏర్పాటు, సమన్వయ విధానాలపై చర్చించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు జయంత్ చల్లా సభల విజయవంతానికి అనుసరించవల్సిన ప్రణాళికలపై ప్రసంగించారు.రాజకీయ, కళా, సాహితీ, , వైద్య, వ్యాపార రంగాలకు చెందిన సదస్సులు, అతిథులు ఈ సభాల్లో పాల్గొంటారని తెలిపారు. అమెరికావ్యాప్తంగా 25కు పైగా నగరాల్లో ఆటా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విశ్లేషించారు. డెలావేర్, మెరిల్యాండ్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, వర్జీనియా రాష్ట్రాల నుంచి సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 70 కమిటీల బాధ్యతలపై సమీక్ష నిర్వహించారు. సదస్సు నిర్వహణ సాఫీగా సాగేందుకు వివిధ బృందాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. కమిటీలకు సంబంధించిన చైర్లు, కో–చైర్లు, సభ్యుల పేర్లతో కూడిన ప్రాథమిక జాబితాను విడుదల చేశారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, సభల కన్వీనర్ శ్రీధర్ బనాలా, ఇతర సభ్యులు శరత్ వేముల, రవి చల్లా, సుధీర్ దమిడి, జీనత్ కుందూర్, తిరుమల మునుకుట్ల, కౌశిక్ సమా, కిరణ్ ఆలా, శ్రీనివాస్ దర్గుల, సంతోష్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి (TCA) నూతన కార్యవర్గం ఎన్నిక



అమెరికాలోని హ్యూస్టన్ తెలుగు భాష, సాంస్కృతిక పరిరక్షణ కోసం నెలకొల్పిన హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి త్వరలో స్వర్ణోత్సవాలను జరుపుకోనుంది. ఈ నేపథ్యంలో సమితి నూతన కార్యవర్గం, ట్రస్టీలను ఎన్నుకున్నారు.నూతన ప్రెసిడెంట్‌గా యాదగిరిరెడ్డి కుడుముల ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా రామకృష్ణగౌడవర్తి, కోశాధికారిగా జయశ్రీ బొందు, కల్చరల్ సెక్రటరీగా స్నేహలత చిర్ర, వెబ్ అండ్ కమ్యూనికేషన్స్‌కు వాణి దూడల, లిటరసీ సెక్రటరీగా మైథిలి చాగంటి, స్పోర్ట్స్ అండ్ స్పెషల్ ప్రాజెక్ట్స్‌కు శ్రీనగేశ్ సూరెడ్డిని సభ్యులు ఎన్నుకున్నారు. బోర్డ్ ఆఫ్ ట్రస్టీలుగా దామోదర్ రెడ్డి జమిలి, ఉషా రంగరాజ్, ఆశాజ్యోతి దేవకీ వ్యవహరించనున్నారు.1976లో చిన్న విత్తనంలా మొలకెత్తిన హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి నేడు వటవృక్షంలా విస్తరించి వేలాది కుటుంబాలకు నీడనిచ్చే స్థాయికి చేరుకుంది. ఐక్యత, సేవాభావంతో ఐదు దశాబ్దాలుగా పనిచేస్తూ, విదేశీ గడ్డపై తెలుగు వెలుగులు ప్రసరింపజేస్తోంది. స్థాపకులు, గత కార్యవర్గాలు, ట్రస్టీలు, వాలంటీర్లు, సభ్యుల సమష్టి కృషితో సంస్థ మంచిపేరు సంపాదించుకుందని నిర్వాహకులు తెలిపారు.

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థుల కోసం పాఠశాలలకు తార్పాలిన్‌ల పంపిణీ




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థుల విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి పాఠశాలలకు తార్పాలిన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పీఎంశ్రీ జడ్పీ హై స్కూల్ కొప్పాక లో జరిగింది. ఈ కార్యక్రమానికి తానా న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు స్పాన్సర్ వహించగా, తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు డా. నరేన్ కోడాలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొప్పాక హై స్కూల్ పరిసర ప్రాంతాల్లోని 16 పాఠశాలలకు తార్పాలిన్‌లు అందజేశారు . గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాల సమావేశాలు, బహిరంగ తరగతులు మరియు ఇతర కార్యక్రమాల సమయంలో నేలపై కూర్చోవాల్సిన పరిస్థితులు ఉండటంతో, ఈ తార్పాలిన్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ తాయని తానా కోశాధికారి రాజా కాసుకుర్తి అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన పాఠశాలలు: కొప్పాక, అంకన్నగూడెం, కొప్పాకగూడెం, సింగవరం, పెదకడిమి, అమ్మపాలెం, భోగాపురం, దుగ్గిరాల, పినకడిమి, వంగూరు, లక్ష్మీపురం, రామచంద్రపురం తదితర గ్రామాల ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కర్రి శ్రీరామ్, ప్రధానోపాధ్యాయులు మట్టా రామకృష్ణ, టీచర్ మరియు కార్యక్రమ సమన్వయకర్త శ్రీమతి సునీత, అలాగే కొప్పాక మరియు పరిసర ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిసర పాఠశాలల ఉపాధ్యాయులు తానా సేవలను ప్రశంసిస్తూ, ఈ తార్పాలిన్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తానా నాయకత్వానికి, ప్రాయోజకుడు సుధీర్ నరేపలుపుకి, కార్యక్రమ నిర్వాహకుడు రాజా కసుకుర్తికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఓహియోలో ఉత్తర అమెరికాతెలుగుసంఘం (TANA) వాలీబాల్ టోర్నమెంట్ ఘన విజయం.. యువతలో విశేష స్పందన





ఉత్తర అమెరికాతెలుగుసంఘం(తానా) ఆధ్వర్యంలో ఓహియో వ్యాలీ ప్రాంతీయ వాలీబాల్ టోర్నమెంట్ మార్చి 1న కోలంబస్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. తెలుగు యువత, క్రీడాకారులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు నాయకత్వంలో తానా క్రీడా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయి. జాతీయ క్రీడా సమన్వయకర్త శివ చావా మార్గదర్శకత్వంలో ఈ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి ప్రదీప్ చందనం సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. గత ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ సంగ , శివ చావా, నాగేశ్వరరావు మన్నె , వీర ప్రతాప్, శ్రీకాంత్ రెడ్డి చింతొళ్ల , మనోజ్ సిరిగిరెడ్డి , చందు గుమ్మళ్ల , శ్రీకుమార్ కాసా, రాఘవ శ్రీహరి, సురేష్ పార్వతి, రాజేష్, వీరేష్ విల్లిగడ్ల , శ్యామ్ దుద్దెల , విప్పల రెడ్డి, యశ్ కోసన మరియు తేజ తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

డివిజన్ -- 1 విజేతలు: Night Fury's జట్టు -- కెప్టెన్ ప్రకాశ్ కటకం. డివిజన్ -- 1 రన్నరప్: Cleveland Setters జట్టు -- కెప్టెన్ బాలా నెట్టెం. డివిజన్ -- 2 విజేతలు: KMA జట్టు -- కెప్టెన్ హర్ష పొలవరపు. డివిజన్ -- 2 రన్నరప్: Volley Aces జట్టు -- కెప్టెన్ రాంబాబు

విజేతలు మరియు రన్నరప్ జట్లకు ఆంధ్రా పీపుల్ ఆఫ్ సెంట్రల్ ఓహియో స్థాపక సభ్యుడు నాగేశ్వరరావు మన్నె , మాజీ అధ్యక్షురాలు వాణి గద్దె ట్రోఫీలు అందజేశారు.

ఈ కార్యక్రమానికి శ్రీ సాయి బాబా దేవాలయం బోర్డు చైర్మన్ తేజో వట్టి, శ్రీ వెంకటేశ్వర దేవాలయం అధ్యక్షుడు వెంకట్ కుసుమాంచి, ఆంధ్రా పీపుల్ ఆఫ్ సెంట్రల్ ఓహియో మాజీ అధ్యక్షుడు సుధాకర్ అల్వాల, కమ్యూనిటీ నాయకులు శ్రీనివాస్ బొడ్డు, భరత్ జటప్రోలు తమ మద్దతు మరియు ప్రోత్సాహాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి ప్రదీప్ చందనం తానా జాతీయ అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావుకి వారి ప్రోత్సాహం మరియు నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన సత్య నిమ్మల మరియు గత ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ సంగకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో తానా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అమెరికాలోని తెలుగు సమాజాన్ని మరింత దగ్గర చేస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.








# ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ లో సిపిఆర్, ఎఇడి శిక్షణ..60 మంది హాజరు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ టీమ్, శ్రీ సాయి గురుదేవ దత్త మందిరం మరియు 'హార్ట్‌సేఫ్ వర్క్‌ప్లేస' సంయుక్త ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని కాంకర్డ్‌లో సిపిఆర్,ఎఇడి శిక్షణ మరియు సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నుండి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 60 మంది పాల్గొని, ప్రాణాలను రక్షించే ఈ కీలక నైపుణ్యాలను ఎంతో ఉత్సాహంతో నేర్చుకున్నారు. కబారస్ కౌంటీకి చెందిన మిస్టర్ మాథ్యూ ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఆయన తన విలువైన సమయాన్ని వెచ్చించి, సిపిఆర్ పద్ధతులు మరియు ఎఇడి పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించారు. ఆయన నైపుణ్యం, సహనం మరియు ప్రత్యక్ష ప్రదర్శనలు పాల్గొన్న వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. అత్యవసర సమయాల్లో ప్రాణాపాయం నుండి ఒకరిని ఎలా కాపాడవచ్చో నేర్చుకునే అవకాశం లభించినందుకు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. తానా నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఇంత అర్థవంతంగా నిర్వహించినందుకు శిక్షకుడికి మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

డాక్టర్ నరేన్ కొడాలి (తానా ప్రెసిడెంట్) మరియు శ్రీనివాస్ లావు (ఇవిపి) తమ నిరంతర ప్రోత్సాహం మరియు నాయకత్వంతో ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలకు అండగా నిలిచారు. హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి ఏలూరి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, రవి (నాని) వడ్లమూడి (తానా అప్పలచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్), నాగ పంచమర్తి (స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్), కిరణ్ కొత్తపల్లి (టీమ్ స్క్వేర్ చైర్), మరియు ఠాగూర్ మల్లినేని (ఫౌండేషన్ ట్రస్టీ) తమ మద్దతు మరియు మార్గదర్శకత్వాన్ని అందించారు.

యువ వాలంటీర్ కీర్తన కొత్తపల్లి ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తన వంతు సహకారాన్ని అందించారు. ఇది యువతరంలో ఉన్న సేవా భావాన్ని ప్రతిబింబించింది. తానా షార్లెట్ టీమ్ మరియు వాలంటీర్ల కృషిని, వారి టీమ్ వర్క్‌ను అందరూ ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తానా ఆరోగ్య అవగాహనను పెంచడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ధైర్యాన్ని, జ్ఞానాన్ని సామాన్యులకు అందిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటోంది.













# తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA ) మెగా కాన్వెంషన్.. ప్రముఖులకు ఆహ్వానం

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) మెగా కాన్వెంషన్ లో బాగంగా టిటిఏ టీం తెలంగాణలోని ప్రముఖ రాజకీయ, సినిమా వారితో పాటు ఇతర రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానించారు. తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ డా. గురవారెడ్డి, ఏఐజి హాస్పిటల్ ఫౌండర్ , ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుడు పద్మశ్రీ డా. నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు. అంతేకాకుండా యంఎస్ఎన్ రియాల్టీ, రాజాపుష్ప ప్రాపర్టీస్ సంస్థలను మెగా కాన్వెంషన్ కు ఆహ్వానించారు. జులై 17-19 ,2026 షార్లెట్ కాన్వెంషన్ సెంటర్ నందు టిటిఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది నాయకత్వంలో జరగనుంది. దీనికి టిటిఏ ఫౌండర్ పైల్ల మల్లారెడ్డి కాగా, చైర్ విజయ్ పాల్ రెడ్డి, కో-చైర్ మోహన్ రెడ్డి పాటోల్ల, సభ్యులు భారత్ రెడ్డి మాదాడి , శ్రీని అనుగు ఉన్నారు.





# హాంకాంగ్ తెలుగు సమాఖ్య (THKTS) ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

హాంకాంగ్, 21 ఫిబ్రవరి 2026– హాంకాంగ్ తెలుగు సమాఖ్య (THKTS) తుంగ్ చుంగ్‌లోని NAAC సెంటర్ ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం (IMLD) వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి జయ పీసపాటి చేసిన ప్రయత్నాలకు పరాకాష్టగా నిలిచింది, ముఖ్యంగా 2021లో జూఎ×ణ–19 మహమ్మారి సమయంలో పిల్లలు మరియు తల్లిదండ్రులలో మాతృభాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించాలని ఆమె సంకల్పించింది సఫలీకృతమైందని తమ ఆనందాన్ని తెలిపారు. 2021 జూమ్ మాధ్యమంలో మొదలెట్టినప్పటినుంచి, ఈ కార్యక్రమానికి ఖచీజూూజూ హాంకాంగ్ అసోసియేషన్ గ్లోకల్ పీస్ సెంటర్ మద్దతునిచ్చింది మరియు ఈ సంవత్సరం NAAC వేదికను మద్దతు ఇవ్వగా, టుమారోస్ యూత్ డెవలప్‌మెంట్ ఫండ్ లిమిటెడ్ (TYFDL) కూడా మద్దతునిచ్చారు. ఖఎఖూ గ్లోకల్ పీస్ సెంటర్‌లో కమ్యూనిటీ విభాగానికి కో–చైర్‌గా సేవలందిస్తున్న శ్రీ తిరునాచ్ నాచియాపన్, IMLD 2026 కన్వీనర్‌గా సహాయపడ్డారు. ఈ సంవత్సరం IMLD థీమ్ "యూత్ వాయిసెస్ ఆన్ మల్టీలింగ్వల్ ఎడ్యుకేషన్" లో పిల్లలు ఉత్సాహంగా నృత్య గాన ప్రదర్శనలు మరియు థీమ్ గురించి మాట్లాడారు, వారు సంస్కృతం, ఇంగ్లీష్, కొరియన్, చైనీస్, బంగ్లా, హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మార్వారీ మరియు మరాఠీలతో సహా వారి మాతృభాషల పట్ల తమ ప్రేమను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాంకాంగ్ మరియు మకావులోని భారత కాన్సులేట్ జనరల్ నుండి గౌరవనీయ కాన్సుల్ 'మిస్ సురభి గోయల్' గౌరవ ముఖ్య అతిధిగా విచ్చేసారు. గౌరవ కాన్సుల్ తన ప్రసంగంలో, ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య ప్రతి ఏటా IMLD నిర్వహిస్తున్నందుకు అభినంచించారు. పిల్లలు తమ మాతృ భాష నేర్చుకుంటున్నందుకు, అభిమానిస్తున్నందుకు వారి తల్లిదండ్రుల ప్రయత్నాలను ప్రశంసించారు. భవిష్యత్తును, ప్రతిభావంతులుగా ఎదుర్కోగల ప్రపంచ పౌరులుగా మారడానికి బహుభాషా నైపుణ్యం తప్పనిసరి అని నొక్కి చెప్పారు. ఆధునిక హిందీ సాహిత్య పితామహుడు భరతేందు హరిశ్చంద్రను ఉటంకిస్తూ, మాతృభాష అన్ని జాతీయ మరియు వ్యక్తిగత పురోగతికి పునాది అని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించిందని, పాల్గొన్నవారు మరియు హాజరైనవారు వారి మాతృభాషలను సంరక్షించడం మరియు ప్రోత్సహించడం మెచ్చుకోతగ్గ విషయమని, ముఖ్య నిర్వాహకులైన జయ పీసపాటిని అభినందించారు .

## వాషింగ్టన్ డి.సి.లో శంకర నేత్రాలయ(అమెరికా) సేవ కోసం నిధుల సేకరణ కార్యక్రమం



2025 డిసెంబర్ 6న డి.సి. మెట్రో ప్రాంతంలో నిర్వహించిన శంకర నేత్రాలయ (SN) నిధుల సేకరణ కార్యక్రమం విశేష విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిష్టాత్మక నేత్ర వైద్య సంస్థ కోసం మొత్తం వి150,000 నిధులు సమీకరించబడ్డాయి. సంస్కృతి మరియు కరుణను ప్రతిబింబించే ఈ వేడుకకు చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ రమణ రెడ్డి మద్దికుంట మరియు ఝుజూజుఇ సభ్యుడు తిరుమల రెడ్డి మునుకుంట్ల నాయకత్వం వహించారు.

ఆ సాయంత్రం థీమ్ కరుణ ప్రతిధ్వనులు: కళ హృదయాన్ని కలిసే స్థలం (Echoes of Compassion: Where Art Meets Heart) గా నిర్వహించబడింది. శాస్త్రీయ మరియు సాంప్రదాయ నృత్య కళలతో సేవా భావాన్ని మేళవిస్తూ ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక అకాడమీలు పాల్గొని యువ మరియు వయోజన నర్తకుల అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సాంస్కృతిక బృంద సభ్యురాలు శ్రీమతి లక్ష్మి బాబు సమన్వయంతో నృత్య ప్రదర్శనలు అత్యంత క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు గౌరవ అతిథిగా శ్రీ ఎస్. వి. ఆచార్య గారు హాజరై తమ ప్రోత్సాహకర సందేశంతో కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. అలాగే 11 మంది వీజూాఖ స్పాన్సర్ల మద్దతు ఈ కార్యక్రమ విజయానికి కీలకమైంది అని నిర్వాహకులు తెలిపారు.



# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో శివాలయాల సందర్శన యాత్ర





తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారు కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహా శివరాత్రి శివాలయాల సందర్శన యాత్రను ఈ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ ఏడాది కూడా నిర్వహించడం జరిగింది . ఈ యాత్ర ఫిబ్రవరి 15వ తేదీ రాత్రి 9 గంటల నుండి ఫిబ్రవరి 16వ తేదీ ఉదయం 6.30 గంటల వరకు నిర్వహించారు. ఈ భక్తి యాత్రలో భాగంగా సింగపూర్ లో ఉన్న 9-12 ప్రముఖ శివాలయాలను సందర్శించడం జరిగింది. ఈ యాత్ర నిర్వహించడానికి సింగపూర్ లోని జురాంగ్ ఈస్ట్ ,బుకిత్ పంజాంగ్, సెంగ్ కాంగ్-పుంగ్గోల్ మరియు టాంపనీస్-బెడోక్ ప్రాంతాల నుండి బస్సులను సమకూర్చి యాత్రను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ దేవాలయాల సందర్శన యాత్రలో భాగంగా వివిధ బస్సుల ద్వారా సుమారు 230 మంది భక్తులు వివిధ దేవాలయాలను సందర్శించి ఆ పరమ శివుని దీవెనలు పొందారు. ఈ శివ రాత్రి మరుసటి రోజు సింగపూర్ లో ఉద్యోగులకు పనిరోజు అయినప్పటికీ ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బస్సులు భక్తుల శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కని ప్రణాళికతో సురక్షితంగా యాత్రను నిర్వహించిన సొసైటీ వారికి ఈ యాత్రలో పాల్గొన్న భక్తులు తమ సానుకూల అభిప్రాయాన్ని కృతజ్ఞతల రూపంలో వాట్సాప్ మాధ్యమంలో తెలియజేసి అభినందించారు. భక్తుల సానుకూల స్పందన కమిటీ సభ్యులను భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రోత్సహించింది.

ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ప్రాంతీయ కార్యదర్శులు సంతోష్ వర్మ మాదారపు, భాస్కర్ నడికట్ల, శశిధర్ ఎర్రమ రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్, దుర్గ ప్రసాద్ , సంతోష్ కుమార్ జూలూరి మరియు ప్రశాంత్ బసిక, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి మిర్యాల మరియు ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము మొదలగు వారు ఉన్నారు.

వీరితో పాటు యాత్రలో సహాయపడిన పెరుకు శివ రామ్ ప్రసాద్,సమ్మయ్య మొలుగూరి, లక్ష్మణ్ రాజు కల్వ, వేణు గోపాల్ ఐరేని, రావుల సుగుణాకర్ రెడ్డి మరియు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలకు ఆర్థిక సహకారం అందించిన నాగులపల్లి శ్రీనివాస్ గారికి సొసైటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల మరియు కోశాధికారి నంగునూరి వెంకట రమణ , సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు మరియు కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి మరియు చల్ల కృష్ణ మొదలగు వారు గత సంవత్సరం లాగే ఈ సారి కూడా భారీ స్పందన వచ్చిందని, సొసైటీ చేస్తున్న వినూత్న కార్యక్రమాలకు సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తున్న సభ్యులందరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగపూర్‌లో ఘనంగా 'శంకరాభరణం వెండితెర నవల' పుస్తకావిష్కరణ



శ్రీ సాంస్కృతిక కళాసారథి, సింగపూర్ ఆధ్వర్యంలో 'శంకరాభరణం వెండితెర నవల' పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రముఖ దర్శకులు కె. విశ్వనాథ్ గారి తనయులు కె. నాగేంద్రనాథ్ చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం 43, బర్గండీ క్రిసెంట్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దాదాపు 70 మంది దర్శకుడు కె. విశ్వనాథ్ అభిమానులు హాజరయ్యారు.

సంస్థ అధ్యక్షులు రత్న కుమార్ కవుటూరు మాట్లాడుతూ, కె. నాగేంద్రనాథ్ తో తనకు దాదాపు పదేళ్లకు పైగా అనుబంధం ఉందని తెలిపారు. సామవేదం షణ్ముఖ శర్మ 2017 లో సింగపూర్ విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన శివపదం కార్యక్రమానికి ఆయన అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని తక్కువ సమయంలో విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీడియో సందేశాలు అందించిన పుస్తక రచయిత, ప్రముఖ దర్శకులు సీనియర్ డైరెక్టర్ వంశీ కి, 'శంకరాభరణం' చిత్ర నిర్మాత ఏడిద నాగేశ్వరరావు తనయులు ఏడిద రాజా కి ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్య అతిథి కె. నాగేంద్రనాథ్ మాట్లాడుతూ, ఈ పుస్తకాన్ని సింగపూర్‌లో ఆవిష్కరించాలని రత్నకుమార్ తో చెప్పగానే అతి తక్కువ సమయంలో ఇంత చక్కగా ఏర్పాట్లు చేసినందుకు అభినందించారు. 'శంకరాభరణం' చిత్రం విడుదల సమయంలో వచ్చిన ఈ పుస్తకం అప్పట్లో తెలుగు ప్రజల అభిమానాన్ని విశేషంగా పొందిందని తెలిపారు. ప్రస్తుతం పుస్తకం అందుబాటులో లేకపోవడంతో పుస్తక రచయిత, సీనియర్ డైరెక్టర్ వంశీ ని సంప్రదించి దీనిని పునర్ముద్రణ చేయించామని చెప్పారు. తమ తండ్రి కె. విశ్వనాథ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 19న హైదరాబాద్‌లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించామని, దానికి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమం అంతటా 'శంకరాభరణం' చిత్రంలోని గీతాలు, విశేషాలు వినిపించడంతో ఇది ఒక అచ్చ తెలుగు పండుగలా అనిపించిందని తెలిపారు.

ఈ సందర్భంగా తొలి పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన సంస్కార భారతి అధ్యక్షులు రమణమూర్తి కి, తెలుగు సమాజం పూర్వ అధ్యక్షులు బి.వి.ఆర్. చౌదరి దంపతులకు, తంగిరాల రాజశేఖర్, సౌభాగ్యలక్ష్మి దంపతులకు కె. నాగేంద్రనాథ్ చేతుల మీదుగా అందజేశారు.

కార్యక్రమంలో 'శంకరాభరణం' చిత్రంలోని గీతాలను చంద్రహాస్ ఆనంద్, షర్మిల, కిరీటి దేశిరాజు, సౌభాగ్యలక్ష్మి, శేషు యడవల్లి ఆలపించగా, శేషశ్రీ వీణపై ఒక గీతాన్ని వాయించి ప్రేక్షకులను అలరించారు. అలాగే దర్శకుడు కె. విశ్వనాథ్ తో ఉన్న వ్యక్తిగత పరిచయాలను పూజా కంద్రప, రామచంద్రరావు ప్రేక్షకులతో పంచుకోగా, చిత్ర మరియు పుస్తక విశేషాలను వేణు రెడ్డి, రాధికా మంగిపూడి, రాంబాబు పాతూరి, శేషు యడవల్లి, సుబ్బు పాలకుర్తి, కోనాల కాళీకృష్ణ తదితరులు వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథుల కోసం రాజశేఖర్--సౌభాగ్యలక్ష్మి దంపతులు ప్రత్యేకంగా తెలుగు వంటకాలతో భోజనాన్ని సిద్ధం చేశారు. ఈ ఏర్పాట్లలో శ్రీలలిత, మాధవి పాలకుర్తి తదితరులు సహకారం అందించారు. కార్యక్రమానికి సుబ్బు పాలకుర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, రాంబాబు పాతూరి, శ్రీధర్ భరద్వాజ్, సత్య జాస్తి, రాజ్ కుమార్ తదితరులు తమ సహాయ సహకారాలను అందించారు.



# ఘనంగా అల్లు శిరీష్, నయనిక రెడ్డి వివాహం

టాలీవుడ్ అగ్ర నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, స్టార్ హీరో అల్లు అర్జున్ తమ్ముడు, నటుడు అల్లు శిరీష్ ఓ ఇంటివాడయ్యారు. తన బ్యాచిలర్ లైఫ్ కి గుడ్ బై చెబుతూ.. తన ప్రేయసి నయనిక రెడ్డి మెడలో మూడు ముళ్లు వేసి ఏడడుగులు వేశారు. మార్చి 6వ తేదీన హైదరాబాద్ లో వీరి వివాహం ఘనంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో శిరీష్ – నయనిక జంట వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. కొల్లూరు ఐనా ఈవెంట్ స్పేస్ లో అల్లు శిరీష్ – నయనిక పెళ్లి జరిగింది. ఈ వివాహానికి చిరంజీవి, సురేఖ దంపతులతో సహా మెగా ఫ్యామిలీ సభ్యులందరూ హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ – అన్నా లెజినోవా, రామ్ చరణ్ – ఉపాసన, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, సుష్మిత కొణిదెల తదితరులు ఈ వేడుకలో సందడి చేశారు. ఈ వేడుకకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త జంటకు రామ్ చరణ్ విషెస్ చెప్పారు. పెళ్లి వేడుకలో పాల్గొన్న చెర్రీ నూతన దంపతులకు అభినందనలు తెలిపారు. అల్లు శిరీష్, నయనిక జంటను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. నయనికతో అద్భుతమైన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించినందుకు శిరీష్ కు అభినందనలు తెలిపారు. మీ వైవాహిక జీవితం ఇద్దరికీ అంతులేని ఆనందం, ప్రేమ, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని రామ్ చరణ్ ఆకాంక్షించారు. అల్లు శిరీష్, నయనిక జంటతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేసుకున్నారు. సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేష్ దంపతులు, నందమూరి కళ్యాణ్ రామ్, తమిళ హీరో కార్తీ, రాశీ ఖన్నాతో సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. సీఎం రేవంత్ ను అల్లు అర్జున్ సాదరంగా ఆహ్వానించి, ఆప్యాయంగా పలకరించారు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చొని కాసేపు ముచ్చటించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా అల్లు శిరీష్ – నయనిక రెడ్డి వివాహ వేడుకకు హాజరయ్యారు.









# మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన విజయ్ రష్మిక (విరోష్) జంట



రాజస్థాన్ లోని ఉదయపూర్‌లో ఫిబ్రవరి 26 గురువారం విజయ్ దేవరకొండ–రష్మిక మందన్న (విరోష్) మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు .విరోష్ పేరుతో జరిగిన ఈ వివాహ వేడుకలకు ఇద్దరికీ సన్నిహితులైన పలువురు కుటుంబ సభ్యులు సినిమా ప్రముఖులు హాజరయ్యారు. గురువారం ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం 10 గం. 10 ని. జీలకర్ర బెల్లం తంతుతో కొత్త జంట ఒక్కటయ్యింది .అదేరోజు సాయంత్రం వదువు ఇంటి కొడవ సంప్రదాయ పద్ధతిలో వివాహ వేడుక నిర్వహించారు.


వెండి తెరపై మంచి జంట అనిపించుకున్న విజయ్ దేవరకొండ–రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంతో ఒక్కటయ్యారు. నా ప్రాణ స్నేహితురాలు నా భార్య అయ్యింది అని పెళ్లి తరువాత విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తంచేయగా. 'నా భర్త విజయ్' అంటూ రష్మిక ప్రపంచానికి పరిచయం చేసింది. స్వశక్తితో ఎదిగిన ఇద్దరు నటులు తమ టాలెంట్‌తో ఎదిగి ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు, కలిసి నటించిన వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు, అనంతరం కొత్త జంట పెళ్లి ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోగా పలువురు ప్రముఖులు అభిమానులు అభినందనలు తెలియజేశారు. అనంతరం విజయ్ దేవరకొండ రష్మికల వివాహ రిసెప్షన్ హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్లో గ్రాండ్ గా జరిగింది. సినీ రాజకీయ ఇతర ప్రముఖులు పాల్గొని నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టాలీవుడ్ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ దంపతులు, అక్కినేని నాగార్జున దంపతులు, నాగ చైతన్య, వెంకటేష్, సుకుమార్ దంపతులు, దిల్ రాజు దంపతులు, మహేష్ బాబు సతీమణి, కూతురు సితార, శేఖర్ కమ్ముల, నాని, నవీన్ పోలిసెట్టి ,రాధిక శరత్ కుమార్ తెలంగాణ ముఖ్యమంత్రి సతీమణి గీత, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ దంపతులు, మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, డి కే అరుణ మొదలైన ప్రముఖులు హాజరయ్యారు.





# హైదరాబాద్‌లో ఏఎస్‌బిఎల్ భారీ హై-రైజ్ ప్రాజెక్టులు

హైదరాబాద్‌లో ఏఎస్‌బీఎల్ హై-రైజ్ ప్రాజెక్టులతో పోచారం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, కూకట్పల్లి కస్టమర్లను ఆకట్టుకుంటోంది. ఈ సంస్థ ముఖ్యంగా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లకు ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో భారీ ప్రాజెక్టులను చేపట్టింది. నిర్మాణ రంగంలో వీరు వాడుతున్న 'ప్రెసిషన్ ఇంజనీరింగ్' మరియు పారదర్శకతకు మంచి గుర్తింపు ఉంది. ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడంలో మంచి ట్రాక్ ఉంది. ఈ కంపెనీ చేపట్టిన ప్రాజెక్టుల్లో ఎన్నో ఉన్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఒక శక్తివంతమైన బ్రాండ్‌గా అవతరించింది. ఈ సంస్థ, కేవలం నిర్మాణానికే పరిమితం కాకుండా, టెక్నాలజీ మరియు వినియోగదారుల అవసరాలను మేళవించి సరికొత్త జీవనశైలిని తన ప్రాజెక్టుల ద్వారా అందిస్తోంది. టెక్-డ్రివెన్ అప్రోచ్ - నిర్మాణ రంగంలో పారదర్శకత కోసం డిజిటల్ ట్విన్ వంటి అత్యాధునిక సాంకేతికతను వాడుతున్న అతికొద్ది సంస్థలో ఇది ఒకటి. దీనివల్ల ప్రాజెక్ట్ పురోగతిని కస్టమర్లు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ మరియు కూకట్‌పల్లి వంటి కీలక ప్రాంతాలో భారీ హై-రైజ్ ప్రాజెక్టులను నిర్మిస్తోంది.


AJITESH KORUPOLU
Founder and CEO ASBL




## లాఫ్ట్ ప్రాజెక్ట్ హైలైట్స్ :

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మిస్తున్న లాఫ్ట్ ప్రాజెక్ట్‌ను అందరికీ నచ్చేలా ఎన్నో సదు-పాయాలతో నిర్మిస్తున్నారు. జీ ప్లస్ 45 ఫ్లోర్లతో ఒక్కోటి 1.94 cr నుండి 2.15 cr, 1,695 ఎస్ఎఫ్ టీ నుంచి 1,870 ఎస్ఎఫ్ టీ విస్తీర్ణంలో 894 ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను నిర్మిస్తోంది. రవాణాపరంగా నగరంలోని అన్ని ప్రాంతాలతో అనుసంధానమైన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఈ ప్రాజెక్టుపై కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని కంపెనీ పేర్కొంటోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కంపెనీ ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. అన్ లాక్ రెంటల్ ఆఫర్ ను ప్రకటించింది. 85వేల రూపాయలను నెలకు అందించేలా ఈ పథకాన్ని కంపెనీ లాఫ్ట్ ప్రాజెక్టులోకి అడుగుపెట్టగానే, పైనుండి జాలువారే జలపాతంతో కూడిన ఒక భారీ ప్రవేశ ద్వారం మీకు స్వాగతం పలుకుతుంది.

**ప్రాజెక్ట్ విశేషాలు :** ఈ ప్రాజెక్ట్ గచ్చిబౌలి - ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ (నానక్‌రామ్‌గూడ) లో ఉంది. ఇది గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ఐటీ కంపెనీలకు మరియు ఔటర్ రింగ్ రోడ్ (ORR) కు అతి సమీపంలో ఉంది. అపార్ట్‌మెంట్ రకాలు - ఇందులో కేవలం 3 బెడ్ రూము లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకమైన డిజైన్ - ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో ప్రతి ఇంటికి విశాలమైన బాల్కనీలు మరియు ఇంటి నుండే ఆఫీస్ పని చేసుకునేలా ప్రైవేట్ వర్క్ స్పేస్ ఆప్షన్లను ఇచ్చారు.

**అద్భుతమైన క్లబ్‌హౌస్:** ఈ ప్రాజెక్టులోని క్లబ్‌హౌస్ 55,000 చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మించబడింది. ఇది ఆధునిక డిజైన్ మరియు వినియోగదారుల కోరికల సమాహారం. ఇక్కడి సౌకర్యాలను మీరు పై అంతస్తులకు వెళ్లేకొద్దీ, పబ్లిక్ ఏరియాల నుండి ప్రైవేట్ జోన్ల వరకు సౌకర్యాలు క్రమ పద్ధతిలో అమర్చబడ్డాయి.



**ముఖ్యమైన సదుపాయాలు:** స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, అవుట్‌డోర్ స్పోర్ట్స్ కోర్టులు, చిల్డ్రన్ ప్లే ఏరియా, మరియు యోగా డెక్ వంటివి ఉన్నాయి.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలకోసం కంపెనీ ప్రాజెక్టు వెబ్ సైట్ ను చూడండి. https://asbl.in/loft




## బ్రాడ్ వే ప్రాజెక్ట్ హైలైట్స్ :

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మిస్తున్న బ్రాడ్‌వే ప్రశాంతత, భద్రత, విశ్వవ్యాప్త దృక్పథం, స్వేచ్ఛ మరియు జీవన నాణ్యతతో ప్రీమియం రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీను ఏఎస్‌బీఎల్ ప్రారంభించింది. 75% ఓపెన్ స్పేస్‌తో 5.03 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకమైన రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఆమోదాన్ని కూడా పొందింది. ఇందులో 885 విలాసవంతమైన జి ప్లస్ 50 అంతస్తులు మరియు 4 బేస్‌మెంట్‌లతో 3 టవర్లు, 2035 నుండి 2650 చదరపు అడుగుల పరిమాణాలతో 3 & 3.5 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఫ్లాట్‌లు ఉంటాయి. ప్రారంభ ధర 2.5 కోట్ల నుండి, డిసెంబర్ 2029 నాటికి అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్, ఇండోర్ మరియు అవుట్‌డోర్ ప్రాంగణాలను సజావుగా ఏకీకరణ చేస్తుంది, మూడు-వైపుల గాజు రెయిలింగ్‌లతో కూడిన విశాలమైన బాల్కనీలు ఆకట్టు కుంటాయి. ఈ బాల్కనీలతో నగరం అందాలను నిరంతరం వీక్షించే అవకాశం ఉంటుంది. అదనంగా, ప్రాజెక్ట్ యొక్క కర్టెన్ వాల్ డిజైన్, పూర్తి ఫ్లోర్-టు-సీలింగ్ విండోలతో, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ యొక్క అబ్జర్వేటరీ తరహా వీక్షణలను అందిస్తుంది.



**ఎన్నో సదుపాయాలు:** కొనుగోలుదారులకోసం ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిట్ నెస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వాకింగ్ ట్రాక్, పికెల్ బాల్, బ్యాడ్మింటన్, క్రికెట్, బాస్కెట్ బాల్ ఆటలకు అనువుగా స్థలాలను ఏర్పాటు చేశారు. జిమ్ సౌకర్యం కూడా ఉంది. క్లబ్ హౌస్ ను 52,000స్క్వేర్ ఫీట్‌లలో ఏర్పాటు చేశారు. అర్బన్ కారిడార్ 55,000 స్క్వేర్ ఫీట్‌లలో ఉంటుంది. చిన్నారులకోసం క్రెచ్, ఇండోర్ కిడ్స్ ప్లే ఏరియా, ఔట్ డోర్ కిడ్స్ ప్లే ఏరియా, కిడ్స్ పూల్, సూపర్ మార్కెట్, సెలూన్, ఇవి ఛార్జింగ్, సేఫ్టీ లాకర్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. బిగ్ లివింగ్ రూమ్, సోషియల్ గ్యాదరింగ్ స్పేస్, బాంక్వెట్ హాల్, కో వర్కింగ్ స్పేస్, లాంజ్ వంటి సౌకర్యాలను ఇందులో కల్పించారు.

ఇప్పుడు కస్టమర్లకోసం కంపెనీ ప్రీ ఇఎంఐ ఆఫర్ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలకోసం కంపెనీ వెబ్ సైట్‌ను చూడండి. https://asbl.in/broadway


LAKESCAPE™
Building Permission No: 4802/GHMC/SLP/2022-BP
TG RERA Registration No: P02400005724
rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Where Everyday Living
Expands Beyond Your Home.
Outdoor Fitness Zone
Basketball Court
Grand Clubhouse
1 Lakh Sq. Ft. - G+11 Floors
Children's Play Area
Indoor Swimming Pool
47 Floors of Bliss
3 & 3.5 BHK Luxury Homes
1,909 - 2,416 Sq. Ft.
₹1.7 Cr* Onwards
T&C APPLY*
Enquire For More:
+91 9115 8888 44
Kondapur, Hyderabad
Next to Chirec International School
Scan for Website


Skyline
BUILDING PERMISSION NO. IIC/0582/2022
RERA NO. P02400005946
www.rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Ascending Above The Rest
6,250 - 11,999 Sq. Ft.
₹8.5 CR* Onwards
T&C APPLY*
1 Sky Villa Per Floor
59 Floors
13 Ft. Ceiling Height
Scan for Website
Enquire For More:
+91 9115 8888 33
Financial District, Hyderabad
A rare blend of calm surroundings and city convenience